

జెఎన్‌టియు కౌన్సిల్ మెంబర్‌గా సతీష్ రెడ్డి

ప్రజాశక్తి-గండేపల్లి

జెఎన్‌టియుకె ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన ఎపి ఉన్నత విద్యా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మూడేళ్ల పదవీ కాలంలో యూనివర్సిటీ అభివృద్ధి కోసం అవసరమైన మేరకు తగు సూచనలు, సలహాలు అందిస్తూ తన వంతు కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ సతీష్ రెడ్డికి జెఎన్‌టియుకె ఉన్నతాధికారులు, ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ రమేష్ ఆదిరెడ్డి, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ సతీష్,, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్

పార్టీ జోన్-2 సమావేశంలో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కాకినాడ రూరల్

సిఎం వైఎస్.జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. కాకినాడ రూరల్ అచ్చంపేట జంక్షన్ వద్ద శనివారం నిర్వహించిన టిడిపి జోన్ 2 సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ వంటి కార్యక్రమాలు విజయవంతమయ్యాయన్నారు. ఇటీవల 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిథిలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో మూడు తామే గెలిచామన్నారు. పంచాయతీ ఉప ఎన్నికల్లో కూడా తెలుగుదేశం గెలిచిందన్నారు. ప్రజల్లో మార్పు ప్రారంభమైందనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. రివర్స్ టెండరింగ్ విధానాన్ని తీసుకొచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. బిసిలు, ఎస్‌సిలు, చేతివృత్తులు, వివిధ రంగాల కార్మికుల పొట్ట కొట్టిన జగన్ ఎన్నడూ లేనంతగా విపరీతంగా ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచారన్నారు. కందిపప్పు రూ.200 అయి డబుల్ సెంచరీ కొట్టిందన్నారు. రూ.250 అయినా ఆశ్చర్యం లేదన్నారు. పెట్రోల్, డీజిల్, ఇసుక, మద్యం, కరెంటు ఛార్జీలు అన్నీ పెంచి పేదలను దగా చేస్తున్నారన్నారు. జలగల మాదిరి ప్రజల రక్తాన్ని తాగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తుండడం గమనార్హం అన్నారు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారని గుర్తు చేశారు. ప్రశాంతమైన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అరాచకాలు పెరిగాయన్నారు.

మళ్లీ ప్రజల వద్దకు వెళ్లాలి

'బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ' అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ మళ్లీ ప్రజల వద్దకు వెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే కలిగే లబ్ధి ప్రజలకు వివరించాలన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు రూ.200 పెన్షన్‌ను రూ.2 వేలు, ఉద్యోగులకు 42 శాతం ఫిట్‌మెంట్, రైతన్నల రుణమాఫీ, అన్న క్యాంటీన్‌లు, పెళ్లి కానుక వంటి అనేక పథకాలను అమలు చేశామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఆ పథకాలన్నీ రద్దు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయనున్న పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. టిడిపి హయాంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని 5.13 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కానీ నేడు రాష్ట్రంలో నిరుద్యోగం 35 శాతానికి చేరుకుందన్నారు.

రోడ్లే వేయలేదు మూడు రాజధానులు ఎలా

ఈ నాలుగేళ్ళలో చిన్న రోడ్డు వేయలేని సిఎం మూడు రాజధానులు ఎలా కడతానంటున్నాడని చంద్రబాబు ప్రశ్నించారు. మూడు అని ప్రజల్ని నమ్మించి, అసలు రాజధానే లేకుండా చేశాడన్నారు. టిడిపి అధికారంలో ఉండి ఉంటే రూ.70 వేల కోట్లు ఖర్చు పెట్టి అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేసేవాళ్లమన్నారు. భవిష్యత్ లో పోలవరం పూర్తి చేసి మూడు పంటలకు నీళ్లు ఇస్తామన్నారు. ప్రభుత్వ ఇసుక దోపిడీ వల్ల 40 లక్షల మంది నిర్మాణ రంగ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు.

రాష్ట్రంలో జగన్ 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి అన్ని వర్గాలపై భారాలు వేశారన్నారు. గతంలో రూ.200 వచ్చే బిల్లును ఇప్పుడు వెయ్యి చేశాడని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.


'కరెంట్ కోతలు లేని చోటు లేదు, బిల్లులపై ప్రభుత్వాన్ని తిట్టని నోరు లేదు, ఈ రెండూ జరగని ఊరే లేదు. అర్థమైందా సైకో జగన్ రెడ్డీ' అంటూ రజనీ కాంత్ డైలాగ్‌తో సెటైర్ విసిరారు. మద్యపాన నిషేధం అంటూ మాయమాటలు చెప్పి ప్రజలను మోసగించారన్నారు. తన తనయుడు లోకేష్ చేపట్టిన యువగళం గ్రాండ్ సక్సెస్ అయ్యిందన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా సమీక్ష చేసారు.


సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

అంతకంటే ముందు జరిగిన సభలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్న నిరంతరం ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలిచిన పార్టీ టిడిపి ఒకటే అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకపోగా అవినీతి, అక్రమాలను పెంచిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, నిరుద్యోగం, పేదరికం వైసిపి పాలనలో విపరీతంగా పెరిగాయన్నారు. రూ.60 వేల కోట్ల విద్యుత్ అదనపు ఛార్జీల భారం ప్రజలపై మోపారన్నారు. పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, యనమల రామకృష్ణుడు, బండారు సత్యనారాయణ, నిమ్మకాయల చినరాజప్ప, కెఎస్.జవహర్, మాజీ ఎంఎల్‌ఎలు వనమాడి కొండబాబు, ఎస్‌విఎస్ఎన్.వర్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్


చెక్కు అందజేస్తున్న ఎంపీ, ఎంఎల్ఎ

పేద ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. స్థానిక దంటు కళాక్షేత్రంలో శనివారం జరిగిన కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్. నాగనరసింహారావు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ దేశం మొత్తం మీద ప్రభుత్వ పథకాల అమలుకు ఒక కేలండర్ ద్వారా తేదీలను ప్రకటించి ఖచ్చితంగా అనుకున్న సమయానికి లబ్ధిదారులకు సొమ్ము అందేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. ఎంతో మంది పాలకులను చూశామని, అయితే ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా ప్రజలకు మంచి చేయాలనే హృదయంతో పనిచేసే సిఎంను మాత్రం ఇప్పుడే చూస్తున్నామన్నారు. సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి సిఎం జగన్ పింఛన్ల సొమ్మును దశలవారీగా రూ.3 వేలు వరకు పెంచుతున్నారన్నారు. నాడు వైఎస్ఆర్, ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలిచే నాయకులుగా గుర్తింపు పొందారంటే అందుకు ప్రధాన కారణం ఇచ్చిన మాటకు కట్టుబడడమేనన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు మాట్లాడుతూ కాకినాడ సిటీలో కొత్తగా 559 పింఛన్లు మంజూరయ్యాయని, పెండింగ్ దరఖాస్తులను కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లకు సంబంధించిన చెక్కును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, ఉద్యానసహాయసంచాలకులు టి.వి. సిరిల్, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోర్టిఫైడ్ బియ్యంతో ప్రజలకు ఆరోగ్య భద్రత

ప్రజాశక్తి-కాకినాడ

పోర్టిఫైడ్ బియ్యంతో ప్రజలకు ఆరోగ్య భద్రత లభిస్తుందని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. శనివారం స్థానిక మెక్లారిన్ హైస్కూల్ మైదానంలో పౌర సరఫరాల సంస్థ, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పోర్టిఫైడ్ బియ్యంతో వంటల పోటీలను ఎంపీ వంగా గీత, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ ద్వారంపూడి భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కాకినాడ అర్బన్ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, కాకినాడ ఆర్‌డిఓ ఎన్‌వివి.సత్యనారాయణ తదితరులు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వంటల పోటీలను ప్రారంభించారు. అనంతరం 30 మహిళా బందాలు ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ఉపయోగించి తయారు చేసిన వివిధ రకాల వంటలను పరిశీలించి, రుచి చూశారు. పోషకాహార బియ్యాన్ని ఉపయోగించి ఫోర్టిఫైడ్ రైస్ పకోడీ, ఫోర్టిఫైడ్ రైస్ నూక బిర్యానీ, లడ్డూలు, గారెలు, సూప్, కిచిడీ, వడియాలు తయారు చేసిన మహిళలను అభినందించారు. ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మార్గదర్శకాలకు అనుగుణంగా బియ్యం కార్డుదారులందరికీ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ బలవర్ధక బియ్యంలో ఉండే ఐరన్ రక్త హీనత నివారణకు, బి12 నాడీ వ్యవస్థ అభివృద్ధికి, ఫోలిక్ యాసిడ్ గర్భస్థ శిశు వికాసానికి ఉపయోగపడుతుందని వివరించారు. అపోహలను వీడి కుటుంబంలోని అందరూ ఫోర్టిఫైడ్ బియ్యం వంటకాలను తీసి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

ఆర్‌బి.పట్నంలో చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - పెద్దాపురం

కాకినాడ రూరల్ అచ్చంపేట జంక్షన్ వద్ద శనివారం నిర్వహించిన టిడిపి జోన్ 2 సమావేశంలో పాల్గొనేందుకు వెళుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు స్థానిక ఎడిబి రోడ్డు ఆర్‌బి పట్నం సెంటర్లో శనివారం తెలుగు యువత ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. యూత్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేయగా చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా వారిని పలకరించారు. కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రసన్న, సానిపిని సురేష్, సుధీర్, నవీన్, పెంకే సుబ్రహ్మణ్యం, మన్యం ప్రసన్నకుమార్, పెనుమర్తి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.


చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న తెలుగు యువత

విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం...

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కాకినాడకు చెందిన శ్రీచైతన్య కళాశాల విద్యార్థుల బస్సుకు సామర్లకోటలో ప్రమాదం తప్పింది. కాకినాడ నుంచి పిఠాపురం రోడ్డు మీదుగా విద్యార్థులను తీసుకు వెళుతున్న బస్సుకు సామర్లకోట పిఠాపురం రోడ్డులోని కోటపేట మసీదు సమీపానికి రాగా ఒకసారిగా బస్సు డ్రైవర్ సీటు కింద ఉన్న ముందు చక్రం యాక్సిల్ నుంచి వేరుపడి, యాక్సిల్ రోడ్డుపై అనుకుని నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో సుమారు బస్సులో 50 మంది విద్యార్థులు ప్రయాణం చేస్తుండగా వారందరూ సురక్షితంగా బయటపడ్డారు. కోటపేట మసీదు వద్ద రోడ్డుకు గోతులు పడడంతో ఆ రోడ్డుపై వెళ్లే వాహనాలు ఆ ప్రాంతంలో అతి తక్కువ వేగంతో ప్రయాణిస్తూ ఉంటాయి. దీంతో కళాశాల బస్సుకు యాక్సిల్ నుంచి చక్రం వేరు కావడంతో కొంతమేర కుదుపులు ఏర్పడి బస్సు నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు బస్సులో ముందుకు పడి భయాందోళనకు గురయ్యారు. రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరగగా భారీ వాహనాలు వెళ్ళలేని పరిస్థితుల్లో ఇరుకుగా ఉన్న ప్రాంతంలో బస్సు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని బ్రౌన్ పేట మీదుగా స్టేషన్ సెంటర్‌కు వెళ్లే రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లకుండా పెద్దాపురం రోడ్డు మీదగా మళ్ళించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. రోజూ విద్యార్థులను తరలించే కళాశాల బస్సుకు ఉన్న లోపాలను సరి చేసుకోకుండానే నిర్లక్ష్య వైఖరితో బస్సు డ్రైవర్ విద్యార్థులను తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. ఈ సంఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్రహం వ్యక్తం చేశారు.

ఉత్సాహంగా సిపిఎం సమరభేరి

జిల్లాలో పలుచోట్ల శనివారం సిపిఎం సమరభేరి ప్రచారం సందర్భంగా ప్రజలు పలు సమస్యలను వివరించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ జగన్నాథపురం ఏటిమొగ జి.ప్లస్ ఒన్ సముదాయంలో సిపిఎం సమరభేరి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ పారిశుధ్యం, వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి సౌకర్యాలు సామాన్యులు నివశించే ప్రాంతాల్లో సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం నగర నాయకులు కె.సత్తిరాజు, దుంపల ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని సిపిఎం బృందం అధికారుల దృష్టికి తీసుకెళుతుందన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, కరెంటు ఛార్జీలకు వ్యతిరేకంగా 4వ తేదీ ఉదయం కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నాయకులు మలకా వెంకట రమణ, వేణు, సూరిబాబు, నాగలక్ష్మి, ఆదర్శ్, జయరాం, జివివి, సత్యవాణి పాల్గొన్నారు. **పిఠాపురం** సిపిఎం సమరభేరి కార్యక్రమంలో భాగంగా విరవాడ గ్రామంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కె.సింహాచలం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రతి నెలా అదనపు భారం మోపుతున్నారన్నారు. మోడీ 2104లో ఎన్నికల హామీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత కోటి 50 లక్షల ఉద్యోగాలు పోయాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రుద్రవరపు భూలోకం, రాగం సత్తిరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పల్లి భూషణం, కొత్తపల్లి నాగేశ్వరరావు, ఆర్.బంగారం, కండెలి కుమారి, వడ్డి సత్తులు పాల్గొన్నారు.


పిఠాపురంలో..



కాకినాడలో..

ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టినరోజు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు శనివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

తాళ్లరేవు పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ పితాని బాలకష్ణ పలు సేవా కార్యక్రమాల్లో పితాని పాల్గొని మాట్లాడారు. పి.మల్లవరంలో డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో యువకులు ఉత్సాహంగా రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. జార్జి పేటలో భవన నిర్మాణ కార్మికులతో సహపంక్తి భోజనం నిర్వహించారు. తాళ్ళరేవు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో అత్తిలి బాబూరావు, విళ్ల వీర, ముత్యాల జయలక్ష్మి, గుడాల శ్రీనివాసరావు, పుణ్యమంతుల సూరిబాబు, ఎం.సత్యమణికంఠ, సూరంపూడి కుమార్, టేకుమూడి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మల రామస్వామి ఆధ్వర్యాన వేడుకలు చేశ్శారు. 15 మంది చిన్నారులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. అనంతరం లెక్చరర్స్ కాలనీలోని రోటరీ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రెల్లి కాలనీలో వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, కటారి శ్రీనివాస్, ఒబిలిశెట్టి గణేష్, చిటికెల నారాయణమూర్తి, వంగలపూడి సతీష్, కొయ్యాని ధర్మారావు, తమనార లక్ష్మణ్ దివాకర్, నామా సతీష్, చిన్ని రాజా, రాము, మణికంఠ, సక్కు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్‌లో** నిర్వహించిన పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకల్లో పెద్దాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మల రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సామర్లకోట బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు అవసరమైన కాస్మెటిక్స్, పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టా జానకీ రామారావు, జనసేన సామర్లకోట పట్టణ అధ్యక్షులు సరోజ వాసు,తుమ్మల ప్రసాద్, బిక్కిన రాజశేఖర్, పెంకె వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ముని్సపల్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతనం చెల్లిస్తానని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయడమే మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేసే ఘనమైన సత్కారమని, అది చేయకుండా దండలేసి సత్కరించడం ద్వారా కార్మికుల కడుపులు నిండవవని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ శనివారం ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు. ఇండియన్ స్మార్ట్ సిటీ 2022 అవార్డుల్లో కాకినాడ రెండో స్థానాన్ని సాధించడంలో మున్సిపల్ కార్మికులు కీలకపాత్ర పోషించినందుకు జిల్లా అధికార యంత్రాంగం వారిని సత్కరిస్తూ అభినందన ర్యాలీ జరిపి చేతులు దులుపుకున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సమానంగా కనీస వేతనాలను రూ.26 వేలు ప్రతి మున్సిపల్ కార్మికునికీ చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులు, వాటర్ వర్క్స్, ఇంజనీరింగ్ విభాగాలలో సుమారు 1000 మందికి పైగా కాకినాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్నారని, వీరిలో క్లాప్ డ్రైవర్లకు రూ.9 వేలు మాత్రమే చెల్లిస్తూ, చట్ట ప్రకారం కనీసం ప్రభుత్వ సెలవులు, క్యాజువల్ లీవులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ విభాగాల్లో కార్మికులకు హెల్త్ అలవెన్సులు ఇవ్వడం లేదని తెలిపారు.

శృంగార వల్లభునికి రూ.2.58 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం


పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ 1,87,470, అన్నదానం విరాళాల ద్వారా రూ 61,750,కేశఖండన ద్వారా రూ 9,350 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, పెద్దింటి నారాయణచార్యులు, పురుషోత్తమాచార్యులు, కృష్ణ, రమేష్, సత్యనారాయణ, అంజనీకుమార్ మార్కండేయులు, గ్రామస్తులు సేవలందించారన్నారు.

శాశ్వత భూ హక్కుపై అవగాహన

ప్రజాశక్తి -కరప

గ్రామ పంచాయితీ పరిధిలోని ఇళ్ల యజమానులకు ప్రాపర్టీ కార్డ్ ఇచ్చేందుకు జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్షకు గ్రామ కంఠం, ఆవాస ప్రాంతాల సర్వేపై అవగాహన కల్పించినట్లు ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, గ్రామ రెవెన్యూ అధికారులు, మహిళా పోలీస్‌లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించారు. డివిజనల్ పంచాయితీ అధికారి అన్నామణి హాజరై పంచాయితీ కార్యదర్శులను గ్రామ పంచాయితీ పన్నులు, పారిశుధ్యంపై సమీక్ష నిర్వహించారని ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు తెలిపారు.

కార్టూ'నిజం'



సెప్టెంబర్ 4న మండలాల్లో ధర్నాలు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 4వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో తలపెట్టిన నిరసన ధర్నాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ ఒక ప్రకటనలో పిలుపు ఇచ్చారు. ధరలు తగ్గించాలని, ఉద్యోగాలు ఇవ్వాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఎం నిర్వహిస్తున్న సమర భేరిలో భాగంగా మండల కేంద్రాల వద్ద జరుగుతున్న ధర్నాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రోజు, రోజుకీ నిత్యావసర వస్తువుల ధరలు అదుపు లేకుండా ఆకాశాన్నంటుతున్నాయన్నారు. రూ.450ఉన్న గ్యాస్ రూ.1200కు పెరిగిందన్నారు. ఎన్నికలు వస్తున్న సందర్భంగా రూ.200 తగ్గించారన్నారు. కాయగూరలు, పప్పులు, నూనెల ధరలు 50 శాతం వరకు పెరిగాయన్నారు. ధరలను అదుపు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అదుపు చేయకుండా బడా వ్యాపారులకు ఆర్థిక లాభం చేకూరే విధంగా కొమ్ము కాస్తోందన్నారు. 2014 నుంచి నిరుద్యోగులను మోసగిస్తూనే ఉందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల పేరుతో మోదీ, జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ ప్రభుత్వాలు యువతకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కేంద్రంతో కుమ్మక్కై రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాలు వేసిందన్నారు. దళితులకు, గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఇచ్చే ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెడుతుందన్నారు. ప్రజలపై ప్రభుత్వాలు మోపుతున్న భారాలపై గత నెల 30 నుండి సెప్టెంబర్ 1 వరకు ప్రజల వద్ద నుండి సంతకాల సేకరణ, సచివాలయాల్లో వినతులు, అర్జీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలను వీటిపై కదలించేందుకు కృషి జరిగిందన్నారు. ప్రజలు అన్నిచోట్లా కదిలి సచివాలయాల వద్ద జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారన్నారు.

ఆర్‌టిసి బస్సులో మంటలు : తప్పిన ప్రమాదం

ఏలేశ్వరం : ఏలేశ్వరం నుంచి నర్సీపట్నం వెళుతునన్న ఆర్‌టిసి బస్సు నుంచి రమణయ్యపేట వద్ద శనివారం రాత్రి ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ప్రయాణికులు హాహాకారాలు చేశారు. బస్సు డ్రైవర్ ఎంఎం.రాజు అప్రమత్తమై బస్సును నిలిపి ప్రయాణికులను దింపేశారు. అప్పటికి బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ రాజు బస్సు కిందకు వెళ్లి బ్యాటరీ నుంచి ఇంజన్‌కు వెళ్లే వైర్లను చాకచక్యంగా కత్తిరించడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. డ్రైవర్ ఎంఎన్.రాజు, కండక్టర్ సిహెచ్.శ్రీనును పలువురు అభినందించారు.

రైల్వే స్టేషన్‌లో డిఆర్ఎం ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

స్థానిక రైల్వే స్టేషన్‌లో విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఆనందరావు పాటిల్ శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఈ తనిఖీల్లో డిఆర్ఎం వెంట ఉన్నారు. తొలుత డిఆర్ఎమ్ స్టేషన్‌లోని ఎఎస్ఎమ్ కార్యాలయంలో సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలించి కొన్ని ట్రాక్ పాయింట్లను గూర్చి ప్రశ్నించారు. అనంతరం రైల్వే ప్లాట్ ఫామ్‌లను, స్టేషన్ ఆవరణ, కార్ పార్కింగ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. కాగా డిఆర్ఎం వెంట ఎఎస్ం రమేష్, సిబ్బంది ఉన్నారు.

నేరాలు ఘోరాలు

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కె.గంగారావు సారాను తరలిస్తుండగా శనివారం కొత్తపేట ఎస్ఇబీ సీఐ మద్దాల శ్రీనివాస్ అదుపులో తీసుకున్నారు. అతని నుంచి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

పశువుల స్వాధీనం : కేసు నమోదు

ప్రజాశక్తి - పిఠాపురం

పార్వతీపురం నుంచి సామర్లకోటకు అక్రమంగా తరలిస్తున్న గోవులను పిఠాపురం పోలీసులు పట్టుకున్నారు. సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం... మండలంలోని ఎఫ్.కె పాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గోవుల అక్రమ రవాణా చేస్తున్న 3 మహీంద్రా బొలెరో పికప్ ఆటోలను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వాహనాల్లో 20 ఆవులు,17 ఆవు దూడలు ఉన్నాయి. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి ఆటోలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. గోవులను సంరక్షణ నిమిత్తం వరహాలపేటలోని గోశాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.


కారు ఢీకొట్టిన ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల దృశ్యం

35 గొర్రెలను ఢీకొన్న కారు

ప్రజాశక్తి - గోపాలపురం

అతివేగంగా వస్తున్న కారు గొర్రెలను ఢీకొట్టిన సంఘటనలో 20 గుర్రెలు మృతిచెందగా 15 గొర్రెలు కాళ్లు విరిగిపోయి కొనప్రాణాలతో కొట్టుమిట్టు లాడుతున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి గొర్రెల కాపరి (యజమాని)గంధం శ్రీనువాస్ తెలిపిన ప్రకారం గోపాలపురం శివారు టొబాకో బోర్డు సమీపంలో శనివారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో గొర్రెలు నేషనల్ హైవేపై వస్తుండగా దేవరపల్లి వైపు నుంచి గోపాలపురం వైపు అతి వేగంగా వస్తున్న ఇన్నోవా ఏపీ 37 డిఆర్ 4545 నెంబర్ గల కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో సుమారు 20 గొర్రెలు మృతి చెందగా సుమారు 15 గొర్రెలు కాళ్లు విరిగి కొనప్రాణంతో ఉన్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు 5 లక్షలకు పైగా ఉంటాయని యజమాని తెలిపారు. కారు ఆపకుండా దురుసుగా అతివేగంగా వెళ్ళిపోయాడు. కారు బీమోలు రోడ్డు గల ఇటుకుల బట్టి వద్ద నిలుపుదల చేసి డ్రైవర్ పారిపోయినట్లు పలువురు తెలిపారు.

వర్షం పడితే రహదారి బంద్

ప్రజాశక్తి - పెద్దాపురం

వర్షం పడితే స్థానిక ఒక్క లంక వారి వీధి – ప్లీడర్ల వీధి సెంటర్ నుంచి మహారాణి సత్రం వీధి రహదారి ప్రారంభంలో వర్షం నీరు ప్రవహించే దారి లేక మోకాళ్ల లోతు నీరు నిలిచిపోతుంది. అనేక సంవత్సరాలుగా ఈ పరిస్థితి నెలకొంటున్నా మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ రహదారి పరిసరాల్లో డ్రైనేజీలు ఆక్రమణ లకు గురికావడం, పూడుకుపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. పెద్దాపురం పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో కురిసిన వర్షం నీరు ఈ రహ దారి మీదుగానే ప్రవహిస్తోంది. ఈ వర్షం నీటి ప్రవాహాన్ని దృష్టిలో పెట్టుకుని రహదారికి ఇరు వైపులా గతంలో పెద్ద డ్రైన్లు నిర్మించారు. ఈ డ్రైన్లు క్రమేపీ ఆక్రమణలకు గురవుతున్నాయి. మరోపక్క పూడుకుపోయిన డ్రైన్ల లో ఎప్పటికప్పుడు పూడిక తీయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంటోందని ప్రజలు విమర్శి స్తున్నారు. ఈ నీరు నిలిచిపోవడంతో మెయిన్ రోడ్డు నుంచి సత్రం వీధి మీదుగా కొత్తపేట, నాగమ్మపేట తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జనసేనలో బిక్కిన రాజశేఖర్ చేరిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోటకు చెందిన తెలుగు యువత జిల్లా నాయకుడు బిక్కిన రాజశేఖర్ జనసేనపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పెద్దాపురం నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాల యంలో శుక్రవారం రాత్రి పార్టీ అగ్రనాయకుడు నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలో చేరారు. బిక్కిన రాజశేఖర్‌కు నాదేండ్ల మనోహర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిక్కిన రాజశేఖర్ ప్రముఖ పారిశ్రామికవేత్త, భీమేశ్వరా లయం వద్ద పోటీగా అన్నదాన ట్రస్టు నిర్వహి స్తున్న మాజీ ట్రస్టుబోర్డు సభ్యులు బిక్కిన సాయి కుమారుడు. బిక్కిన తోపాటు సామర్ల కోటకు చెందిన పోలినాటి గౌతమ్ అభిషేక్, చిన్నా, అమలకంటి బాబు, తోపాటు పి వేమ వరం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సృజన బాబు తదితరులు న్నట్లు తుమ్మలబాబు తెలిపారు.



హాస్టల్‌కు దోమల మెస్ ఏర్పాటు

ప్రజాశక్తి -కరప

మండలంలోని కరపలో సాంఘిక సంక్షేమ వసతి గృహంలో గల కిటికీలకు దోమల నివారణ మిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు దోమ కాటుతో ఇబ్బంది పడుతున్న కారణంగా జనసేన పార్టీ కార్యకర్తలు తదేకం ఫౌండేషన్ సాయంతో శనివారం పంతం సందీప్ ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి కొండలరావు, భోగిరెడ్డి గంగాధర్, బండారు మురళి, సుందర సత్తిబాబు సైనవరపు, భవాని శంకర్, యాళ్ల పండు, కాకినాడ రూరల్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పోరాటాల హోరు... నిరసనల జోరు

గోదారి గలగలలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజా సమస్యలపై వామపక్ష పార్టీల పోరాటాలు ఈ వారంలో హోరెత్తాయి. ఆ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై 'సిపిఎం సమరభేరి' పిలుపు ఇచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలపై నిరసనలు, ఆందోళనలు, సంతకాల సేకరణ కార్యక్రమాలలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ మద్దతు తెలుపుతున్నారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలను అత్యంత వేగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి సైతం రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. 2014 ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను మోదీ ప్రభుత్వం బుట్టదాఖలు చేసిన విషయం విదితమే. రాష్ట్ర ప్రయోజనాలను సైతం పక్కన పెట్టిన గత తెలుగుదేశం ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. మరోవైపు రిజిస్ట్రేషన్ శాఖలో ప్రకంపనలు మొదలయ్యాయి. దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్‌డౌన్ కార్యక్రమం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది. డిజిటల్ విధానం పేరుతో ప్రభుత్వం అనుసరించ చబోయే నూతన విధానంతో ప్రజల ఆస్తుల కు సైతం రక్షణ ప్రశ్నార్థకం మారనుంది తెలుస్తోంది. దీంతో గడిచిన వారం రోజులలో రిజిస్ట్రేషన్ సేవలపై తీవ్ర ప్రభావం కన్పించింది. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి పాత విధానాన్నే అమలు చేయాలనే డిమాండ్ వ్యక్తమ వుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మేరకు స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

ఓ వైపు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల భారాలతో సామాన్య, దిగువ మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు నానాటికి క్షీణిస్తున్నాయి. ఈ పరిస్థితులలో వామపక్ష పార్టీలు మాత్రమే ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యలపై ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయి. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలను నిలదీస్తున్నాయి. అయితే రాష్ట్రంలోని తెలుగు దేశం, వైసిపి పార్టీ శ్రేణులు పూర్తిగా ప్రజా సమస్యలను విస్మరించాయి. బిజెపి ప్రభుత్వాన్ని ఎక్కడా నిలదీసే పరిస్థితులు కన్పించడంలేదు. మరోవైపు రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సమీకరణలు ప్రధాన పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని తాజాగా కాకినాడ సమావేశంలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మరో వైపు యువగళం పేరుతో ఆ పార్టీ యువనేత లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఉమ్మడి జిల్లాలోకి ప్రవేశించింది. నల్లజర్లలోకి ప్రవేశించిన యువగళం కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను ఏకరువుపెట్టారు. ఆ సమస్యలన్నింటినీ తాము అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామంటూ యువనేత చెప్పి వారిని కొనసాగించారు. మరోవైపు వైసిపి ప్రజా ప్రతినిధులు తమ స్థానాలను నిలబెట్టుకోవటం కోసం పాట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే అక్కడక్కడా అసంతృప్తులు, ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతివిమర్శలు ఒక్కొటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ రెండు పార్టీలు విధానపరమైన అంశాలపై స్పష్టత ఇవ్వకుంటే రాబోయే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదు.

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గత నెలలో కళ్ల కలకతో అత్యధిక మంది ఆసుపత్రుల గురైన విషయం విదితమే. తాజాగా జ్వర పీడితుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో ఓపీల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్ట్‌లు మొదలు కొని వివిధ రకాల పరీక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో లభించడం లేదు. అత్యధిక మంది జిల్లాలో ప్రధాన ఆస్పత్రి అైన రాజమహేంద్రవరం, కాకినాడ రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామాల్లోనే ఆర్‌ఎంపీలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గుర్తింపు సంఘం ఎన్నికల కోసం పోరుబాట

తూర్పుగోదావరి జిల్లాలో పేపర్ మిల్లు కార్మికుల ఐక్య పోరాటాల చరిత్ర కలిగిన ఏపి పేపర్ మిల్లు కార్మికులు మరోసారి పోరుబాట పట్టారు. తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం గతంలో దశలవారీ ఉద్యమాలు నిర్వహించిన విషయం విదితమే. తాజాగా గుర్తింపు సంఘం ఎన్నికల కోసం ఆందోళనలు చేపట్టారు. గత కొంత కాలంగా ఈ ఎన్నికలను సాంకేతిక కారణాలు అడ్డుగోడలుగా నిలిచిన విషయం విదితమే. తాజా పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పటికీ కార్మికశాఖ, జిల్లా అధికార యంత్రాంగం చొరవ చూపించింది. దీంతో ఆగ్రహించిన కార్మిక సంఘాలు పోరాట మార్గాన్ని ఎంచుకున్నాయి. తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి.

ప్రజలకు పరిశుభ్రమైన నీళ్లు ఇవ్వండి: టికె

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


మార్కెండేయ స్వామి ఘాట్‌ను శుభ్రం చేస్తున్న సభ్యులు

రాజమహేంద్రవరం ప్రజలకు రక్షిత మంచినీళ్ళు. స్నానానికి పరిశుభ్రమైన నీళ్ళు ఇవ్వాలని గోదావరి పరి రక్షణ సమితి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక మార్కండేయ స్వామి రేవులో ఆయన సమితి సభ్యులతో కలిసి గోదావరి లో పేరుకు పోయిన చెత్తా చెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా గోదావరి పరిరక్షణ సమితిని ప్రారంభించామని చెప్పారు. దీని ద్వారా అనునిత్యం గోదావరి రేవులను శుభ్ర పరుస్తూ, పారిశుధ్యంపై చైతన్యం కలిగిస్తున్నట్లు చెప్పారు. తాగడానికి మంచి నీరు, స్నానం చేసేందుకు శుభ్రమైన నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తాను 46 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయ రామ రాజు మున్సిపల్ కమిషనర్ గా ఉన్నపుడు గోదావరిలో చెత్త తొలగింపునకు ఓఎన్జీసీ సహకారంతో రూ 50 లక్షల ఖర్చు పెట్టి మిషన్ కొనుగోలు చేశారని, కొన్ని రోజులు ట్రైల్ రన్ నిర్వహించారని నెల తర్వాత ఆ మిషన్ కనిపించలేదని ఆరోపించారు. ఆ మిషన్, డబ్బు ఏమైపోయిందో తెలియలేదన్నారు. గోదావరి ప్రక్షాళన కోసం 'నమో నమామి' పథకం కింద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూ.54 కోట్లు మంజూరు చేశారని, అదే క్రమంలో తాము చేపట్టిన గోదావరి పరిరక్షణ ఉద్యమం ఫలితంగా సీఎం జగన్ సానుకూలంగా స్పందించి రూ 34 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ కింద విడుదల చేశారని, ఈ నిధులన్నీ ఏమయ్యాయని విశ్వేశ్వర రెడ్డి ప్రశ్నించారు. రాజమండ్రి పేపరు మిల్లు నుంచి 70 ఎంఎల్‌డి రసాయన వ్యర్థ జలాలు గోదావరిలో కలుస్తుండగా, కార్పొరేషన్ పరిధిలోని నల్లా చానళ్ల నుంచి 60 ఎం ఎల్ డి మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర రావు, అప్పారావు, కల్లి అప్పలరెడ్డి, సుబ్బరాజు, కొంచాడ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

8న చలో తిరుపతిని జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం


సమావేశంలో మాట్లాడుతున్న మధు

రాష్ట్రాన్ని రక్షించండి – దేశాన్ని కాపాడండి నినాదంతో ఈ నెల 8వ తేదీన తిరుపతిలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో పార్టీ నగర కార్యవర్గ సమావేశం సీపీని రమణమ్మ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ బస్సు యాత్ర రాష్ట్రంలో విజయవంతంగా జరుగుతుందని అన్నారు. సిపిఐ బస్సు యాత్రలో అనేక ప్రజా సమస్యలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ కు ప్రజలు వివరించారని తెలిపారు. వైసిపి పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వివిధ రూపాల్లో పన్నులు వేస్తూ ప్రజలను మానసిక ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ సర్కార్ దేశానికి ప్రమాదకరంగా మారిందనీ ఆరోపించారు. మోడీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే ప్రమాదం లేకపోలేదన్నారు. రాష్ట్రంలో ఇసుక, మైనింగ్, మద్యం మాఫియాతో తాడేపల్లి పాలస్ డబ్బు చంచులతో మూలుగుతుందని ధ్వజమెత్తారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, సహ్యకార్యదర్శి సప్ప రమణ, కార్యవర్గ సభ్యులు నల్ల రామారావు, వానపల్లి సూర్యనారాయణ, యడ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇకపై పిహెచ్‌సిల్లో నిరంతర వైద్య సేవలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి అన్ని పీహెచ్ సీలలో నిరంతరం వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. 24 గంటలూ డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా ఇప్పటికే సర్దుబాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే చాలా ఆస్పత్రులలో వైద్యులు, సిబ్బంది కొరత వలన నిరంతర వైద్య సేవలు అందుతాయా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

కాకినాడ జిల్లాలో కరప, పిఠాపురం మండలం విరవ, మల్లం,యు.కొత్తపల్లి, గొల్లప్రోలు, రౌతులపూడి, జగ్గంపేట, గండేపల్లి తదితర ప్రాంతాల్లో 44 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ సీ) లు ఉన్నాయి.వీటిల్లో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ, ఎంపీ హెచ్ఓ తదితర 14 మంది ఉండాలి.ఇందులో ఒకక్ డాక్టర్ పీహెచ్ సీకు వచ్చే రోగులకు వైద్యం అందించాలి. మరొకరు 104 వాహనం ద్వారా పీహెచ్సీ పరిధిలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్ వెళ్లి ఉదయం నుంచి ఓపీ చూడటం, మధ్యాహ్నం నుంచి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయించుకున్న రోగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, పాఠశాలల్లో విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు వైద్య సేవలందించాలి.సిబ్బంది అంతా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డ్యూటీలోనే ఉండాలి.

24 గంటలూ సేవలు

ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా ప్రభుత్వం ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు ఆసుపత్రిగా మార్పులు చేయ నుంది. ఇప్పటికే జిల్లాలో కొన్ని ముఖ్యమైన కేంద్రాల్లో నిరంతరం సేవలు అందిస్తు న్నామని ఉన్నతాధికారులు తెలిపారు. ఇకనుంచి అన్ని చోట్ల ప్రజలకు వైద్య సేవలు అందించాలని భావిస్తున్నారు. ముగ్గురు స్టాఫ్ నర్సులను మూడు షిఫ్టులుగా విధులు నిర్వహించేలా సర్దుబాటు చేయనున్నారు. అత్యవసర కేసులు వస్తే కాల్ డ్యూటీపై డాక్టర్లు సేవలు అందిస్తారని



యు.కొత్తపల్లిలోని పిహెచ్‌సి

చెబు తున్నారు.అయితే అనేక ఆసుపత్రులలో సాయంత్రం 4 గంటలు దాటితే వైద్య సేవలు గగనంగా మారుతున్నాయి. పలుచోట్ల మధ్యాహ్నం వరకే వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. ఆ తర్వాత సిబ్బంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్యం చాలా చోట్ల సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో 24 గంటలూ వైద్య సేవలు అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పలుచోట్ల వైద్యుల పూర్తిస్థాయిలో నియామకం చేపట్టలేదు. సిబ్బంది కొరత కూడా వేధిస్తున్న మూలంగా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు సెలవు రోజుల్లో వైద్యం గగనంగా మారుతుంది ఆదివారాలు ఇతర పండుగ రోజుల్లో అయితే వైద్యులు అందుబాటులో ఉండడం లేదని పలువురు రోగులు చెబుతున్నారు. ఇంకోవైపు వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు కూడా ఎక్కడా అందుబాటులోకి రాలేదు.

బాధితులను ఆదుకోవడానికి చట్టాలు ఉపయుక్తం

ప్రజాశక్తి-అమలాపురం

బాధితవర్గాలను ఆదుకోవడానికి రాజ్యాంగం ద్వారా అనేక చట్టాలుఉన్నాయని, ఆ చట్టాలపై అవగాహన తెచ్చుకోవడంతోపాటు, ఆ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. నల్సా న్యూ మద్యుయల్ మెగా లీగల్ సర్వీసెస్ క్యాంపును శనివారం జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ, జిల్లా పరిపాల యంత్రాంగం సమన్వయంతో ముమ్మిడివరం ఎయిమ్స్ కాలేజీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ సమాజంలోని బాధిత వర్గాలను ఆదుకోవడానికి పలు చట్టాలు ఉన్నాయని, వీటిని వినియోగించుకోవడంలో ఆయా వర్గాలు విఫలమవుతున్నాయని, ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన పెంపొందించే విధంగా కార్యక్రమాలు జరగాలన్నారు. ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటిని అరికట్టే విధంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయవలసి ఉందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే వారికి ఎలాంటి హక్కులు ఉండవని, వీరి గురించి ఆలోచన చేయవలసి ఉందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఏమైనా సమస్యలు వస్తే ఎవరి వద్దకు వెళ్లాలి..? ఏమి చెప్పాలి..? ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన ఉండదన్నారు. జిల్లాలో ఇలాంటి వర్గాల్లో కార్మిక శాఖతోపాటు న్యాయ సేవ సాధికారిక సంస్థలు అవగాహన కల్పించాలన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న వారికోసం ఇశ్రం ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అసంఘటిత రంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 4 లక్షల మందిగా ఉన్నారని, వీరిలో రెండు లక్షల 50 వేల మందిని ఇప్పటికే గుర్తించడం జరిగిందని, మిగతా వారిని గుర్తించే కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలో ఆలమూరు, మండపేట, కపిలేశ్వరం లాంటి ప్రాంతంలో ఇటుక బట్టి లలో బయట ప్రాంతాలను వచ్చే పని చేసే బాల కార్మికులను గుర్తించడం జరిగిందన్నారు. దీనిని అరికట్టేవిధంగా జాయింట్ యాక్షన్ టీం పని చేస్తున్నాయన్నారు. జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ, చైల్డ్ మ్యారేజెస్ సంఖ్య నమోదు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. బాల్య వివాహాల వల్ల అనర్థాలు జరుగుతున్నాయని పుట్టిన పిల్లల్లో పౌష్టికారమైన సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. తూర్పు గోదావరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరి కె .ప్రత్యూష కుమారి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ దిశగా ఇప్పటికే 50 క్యాంపులు నిర్వహించడం జరిగిందని 15 వేల మందిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళల రక్షణలో కేవలం విద్య ఒకటే సరిపోదని వాటితో పాటు ఒకేషనల్ కోర్సుల ఆవశ్యత ఉందని ఆ దిశగా సంస్థ పనిచేస్తుందన్నారు. బాధిత వర్గాలు న్యాయపరంగా తమకు న్యాయం చేయాలని తగు సమాచారం అందిస్తే ఎలాంటి మారుమూల ప్రాంతానికైనా వెళ్లి న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని అమలాపురం సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వి. నరేష్ వెల్లడించారు. నల్సా ఆధ్వర్యంలోని జిల్లా న్యాయ సేవ సాధికారిక సంస్థ ముఖ్యంగా మూడు అంశాలపై పనిచేస్తుందన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల హక్కు లను కాపాడడం, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతోపాటు ఆడపిల్లల్లో గుడ్ టచ్ బాడ్ టచ్ పట్ల ఇంట్లో తల్లిదండ్రులు, స్కూల్లో ఉపాధ్యాయులు, హాస్టల్లో వార్డెన్లు అవగా హన కల్పించే విధంగా ప్రత్యేక దష్టి సారించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో న్యాయపరంగా వచ్చే అర్జీల పరిష్కారంలో త్వరితగతిన పరిష్కరించే విధంగా ఒక న్యాయవాదిని ఏర్పాటు చేసి తమ వంతుగా జిల్లా యంత్రాంగానికి సహకారం అందిస్తామన్నారు. తొలితగా జడ్జిలు, జిల్లా కలెక్టర్ ఎమ్స్ కాలేజీ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించి అక్కడ అమలు జరుగుతున్న పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జడ్జీలకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతోపాటు ఇతర అధికారులకు మెమొండోలతో సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ అభివద్ధి సంస్థ చెందిన మహిళ గ్రూపులకు 22 కోట్ల 10లక్షల రూపాయల విలువ చేసే చెక్కును ఆయా సంఘాలకు అందించారు. అదేవిధంగా ఐసీడీఎస్ సంబంధించి గర్భిణి, బాలింతలకు పౌష్టికాహార కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ అమలాపురం కె.శైలజ , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి..గౌరీ శంకర్రావు, ముమ్మిడివరం ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మహమ్మద్ రహమతుల్లా, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, డిఆర్‌డిఏ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, లేబర్ డిపార్ట్మెంట, డిజేబుల్ డిపార్ట్మెంట్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

5న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-యానాం

యానాం ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఈనెల 5న నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఎ.ఈ.లంక కష్ణారావు తెలిపారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకూ ఆయా సమస్యలపై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రదానంగా విద్యుత్ అంతరాయం, లో ఓల్టేజ్, పనిచేయనిమీటర్ల మార్పు, పేరు బదిలీ, బిల్లుల సవరణ, బిల్లులు జారీ వంటి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. నేరుగా వచ్చి ఫిర్యాదులు ఇవ్వలేని వారు ఈమెయిలు ద్వారా పంపవచ్చునని తెలిపారు.

ఎల్‌డిసి పరీక్షలో 13 మంది ఉత్తీర్ణత

ప్రజాశక్తి-యానాం

పుదుచ్చేరి పాలనాసంస్కరణల విభాగం నిర్వహించిన ఎల్‌డిసి పరీక్ష ఫలితాలు శుక్రవారం రాత్రి విడుదలయ్యాయి. మొత్తం 165 ఎల్‌డిసి, 65 స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన (ర్వహించిన పరీక్షలో యానాం నుంచి రికార్డు స్థాయిలో ఎల్ డి సి 13 మంది,స్టోర్ కీపర్ కి ఏడుగురు రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఎంఎల్ఎ అశోక్ శుభాకాంక్షలు తెలిపారు. కోచింగ్ అందించిన శ్రీనివాస కోచింగ్ సెంటర్ యాజమాన్యాన్ని అభినందించారు.


వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లాడి

వైఎస్సార్‌కు పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి-యానాం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం యానాం – ద్రాక్షారామ రోడ్లో గల ఆయన విగ్రహా నికి ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి, పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతిఃధి మల్లాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

క్యాన్సర్ వ్యాధి నివారణ సాధ్యమే

డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం ద్వారా ఆ వ్యాధిని నివారించవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో క్యాన్సర్ ముందస్తు లక్షణాలు వాటి నివారణలో భాగంగా ప్రైవేటు హాస్పిటల్స్ సహకారంతో జిల్లాలో ఉన్న గ్రామాల్లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను ఏర్పాటు అంశంపై శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడానికి ప్రైవేటు హాస్పిటల్స్ సహకారంతో జిల్లాలో ఉన్న గ్రామాల్లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తించినట్లయితే క్యాన్సర్‌ను అరికట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మనుషుల్లో తరచుగా వచ్చేటువంటి కొన్ని లక్షణాలను ముందుగా గుర్తింకి, స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా ముందస్తుగానే క్యాన్సరు గుర్తించవచ్చన్నారు. దీర్ఘకాలంగా మలబద్ధకం, డయేరియా, మూత్ర విసర్జనలో నొప్పి, ముత్రంలో రక్తం, తరచుగా మూత్రానికి వెళ్లాల్సి రావడం, శరీరంపై పుండ్లు ఏర్పడి చాలా కాలంపాటు మానకపోతే , నోట్లో చాలా కాలంపాటు పుండ్లు ఉండి, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడటం, మలంతోపాటు రక్తం రావడం లేదా మలం నలుపు రంగులో కనిపించడం, రొమ్ములపై నొప్పిలేని గడ్డలు, రొమ్ములు లేదా చనుమొనల్లో నొప్పి... చనుమొనల నుంచి స్రావాలు కారడం వంటివి ఉంటాయన్నారు.

మహారాజశ్రీ 2వ అడిషనల్ సీనియర్ సవిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.No.182/2023 in O.S.No.137/2017
Between:
1.Akula Venkata Nageswari
2.Akula Mani Kumar
3.Akula Mallikarjuna Swamy
4.Akula Naga Tejaswi
...Petitioners/Plaintiffs
And
Girijala Siva Suryanarana and Others ...Respondents/Defendants
R6.Sonna Beby wife of Trimurthulu, Hindu aged 38 Years, house wife, r/o.Door No.3-5-008, Yanam, Panducheri State.
R7. Nallajana Bhavani, wife of Dorababu, Hindu, Aged 36 Yrs, House wife, r/o.Door No.10-13-28, Peddapuram, Peddapuram Mandal.
...Respondents/Defendants
పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయు చున్నారు. కావున ది.11-9-2023 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి కె.హనుమంతురావు
తేది.01.9.2023 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 2వ అడిషనల్ సీనియర్ సవిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.No.181/2023 in O.S.No.137/2017
Between:
1.Akula Venkata Nageswari
2.Akula Mani Kumar
3.Akula Mallikarjuna Swamy
4.Akula Naga Tejaswi
...Petitioners/Plaintiffs
And
Girijala Siva Suryanarana and Others ...Respondents/Defendants
R6.Sonna Beby wife of Trimurthulu, Hindu aged 38 Years, house wife, r/o.Door No.3-5-008, Yanam, Panducheri State.
R7. Nallajana Bhavani, wife of Dorababu, Hindu, Aged 36 Yrs, House wife, r/o.Door No.10-13-28, Peddapuram, Peddapuram Mandal.
...Respondents/Defendants
పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయు చున్నారు. కావున ది.11-9-2023 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి కె.హనుమంతురావు
తేది.01.9.2023 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 2వ అడిషనల్ సీనియర్ సవిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.No.183/2023 in O.S.No.137/2017
Between:
1.Akula Venkata Nageswari
2.Akula Mani Kumar
3.Akula Mallikarjuna Swamy
4.Akula Naga Tejaswi
...Petitioners/Plaintiffs
And
Girijala Siva Suryanarana and Others ...Respondents/Defendants
R6.Sonna Beby wife of Trimurthulu, Hindu aged 38 Years, house wife, r/o.Door No.3-5-008, Yanam, Panducheri State.
R7. Nallajana Bhavani, wife of Dorababu, Hindu, Aged 36 Yrs, House wife, r/o.Door No.10-13-28, Peddapuram, Peddapuram Mandal.
...Respondents/Defendants
పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయు చున్నారు. కావున ది.11-9-2023 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి కె.హనుమంతురావు
తేది.01.9.2023 అడ్వకేట్, రాజమండ్రి.

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 101/2016
Between :
ఆకాశపు జ్యోతిరాజ్ ...పిటీషనర్
(రిప్రజెంటింగ్ బై పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్)
మరియు
షేక్ గౌసియా బేగం (డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్లు
రెస్పాండెంట్లు :
2) షేక్ అహ్మద్ ఆలీషా, S/o. (లేటు) బాజన్ డో.నెం. 1-3-50, సామర్లకోట, కాకినాడ జిల్లా.
3) షేక్ రజియా బేగం, D/o. (లేటు) బాజన్ డో.నెం. 1-3-50, సామర్లకోట, కాకినాడ జిల్లా.
4) షేక్ రహీమా బేగం, D/o. (లేటు) బాజన్ డో.నెం. 1-3-50, సామర్లకోట, కాకినాడ జిల్లా.
5) షేక్ రేషుమా బేగం, D/o. (లేటు) బాజన్ డో.నెం. 1-3-50, సామర్లకోట, కాకినాడ జిల్లా.
6) షేక్ రహీమా, D/o. (లేటు) బాజన్ డో.నెం. 1-3-50, సామర్లకోట, కాకినాడ జిల్లా.
7) షేక్ రుక్సనా బేగం, D/o. (లేటు) బాజన్ డో.నెం. 1-3-50, సామర్లకోట, కాకినాడ జిల్లా.
కోర్టువారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో ప్రతివాది అయిన షేక్ గౌసియా బేగం గారు మరణించి నందున మిమ్ములను ఆమెకు వారసులుగా చేర్పించుటకు గాను I.A. 632/2023, ఎబేట్మెంటు రద్దు చేయమని I.A. 631/2023 మరియు ఎబేట్మెంటు రద్దు చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయుటలో కలిగిన ఆలస్యంను మన్నించమని I.A. 630/2023 లు దాఖలు చేయగా మీ హాజరు నిమిత్తమై నోటీసులు పంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, యిందుమూలంగా తెలియచేయునదేమనగా పై నెంబరు వ్యాజ్యము వాయిదా ది. 06-09-2023న ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట మీరు ఉదయం గం. 10-30 ని॥లకు స్వయంగా కానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరు కానీ ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.
కొత్త మాణిక్యాలరావు, న్యాయవాది
పిఠాపురం. ది.01-9-2023
అన్నపూర్ణ థియేటర్ వెనుక, కుంతి మాధవనగర్, పిఠాపురం